26న 'సిరికాకొలను చిన్నది' నృత్య రూపకం

రవీంద్రభారతి, జూన్ 22 : సినీ కవి వేటూరి సుందరరామ మూర్తి రచించిన 'సిరికాకొలను చిన్నది' పాటలను ప్రముఖ నాట్యగురువు స్మితమాధవ్ నృత్యరూపకం కల్పన చేసి రవీంద్రభారతి ప్రధాన వేదికపై ఈ నెల 26వ తేదీన సాయంత్రం నిర్వహించనున్నట్లు సంస్థ కన్వీనర్ బీఎస్ రాజ్యలక్ష్మి పత్రికా ప్రకటనలో తెలిపారు. వేటూరి సుందర రామమూర్తి ఎన్నో ఏళ్ల క్రితం రూపకంగా బాల రామాయణంలో సీతగా ఒకప్పుడు నటించిన స్మితా మాధవ్ తన శిష్యబృందం కళాకారులతో తొలిసారిగా ప్రదర్శించ నున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మాలక్ష్మీగ్రూప్ అధినేత హరీశ్ యార్లగడ్డ, విద్యావేత్త ప్రీతిరెడ్డి, సినీ కవి భార్గవి, శాస్త్రవేత్త డా. జి.సతీష్ రెడ్డి తదితరులు విచ్చేయనున్నట్లు సంస్థ కన్వీనర్ వీఎస్ రాజ్యలక్ష్మి తెలిపారు.

పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

నోటుపుస్తకాలు పంపిణీ చేస్తున్న ట్రస్టు ప్రతినిధులు

అబిడ్స్, జూన్ 22 : వి. పాండు ముదిరాజ్ పదవ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రగతి సేవ సమస్త చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండి రమేశ్ పాల్గొని నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వి శకుంతల ముదిరాజ్, యు. చెన్నయ్య, రామచంద్రయ్య, పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్, వి నరసింహారావు ముదిరాజ్, వెంకట్‌దాస్, భిక్షపతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

అమ్మవారిని పూజిస్తే అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని కాచిగూడ కార్పొరేటర్ ఉమా యాదవ్ అన్నారు. నల్ల పోచమ్మ దేవాలయం చైర్మన్ కన్నె రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరానగర్ లోని నల్ల పోచమ్మ దేవాలయ మూడవ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ పటేల్, సి.వినోద్ యాదవ్, రాజేందర్, రాజ్ కుమార్, మల్లికార్జున్, వెంకటేశ్, శ్రావణ్, సురేశ్‌యాదవ్, రవియాదవ్, భీమ్రాజ్, సంతోష్, రామకృష్ణ, రాజు, హజారిబాబు, దీపక్, లావణ్య, శాంతాబాయి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

– కాచిగూడ, జూన్ 22

కేసీఆర్ హయాంలోనే బీసీలకు గుర్తింపు

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను సన్మానిస్తున్న అంబర్‌పేట నియోజకవర్గం బీసీ ఐక్యవేదిక ప్రతినిధులు

కాచిగూడ, జూన్ 22 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బీసీ కులవృత్తులకు పూర్వ వైభవం తీసుకువచ్చాడని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కొన్నేళ్లుగా బీసీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను ఆదివారం రాత్రి బీసీ కుల సం ఘాల ఐక్యవేదిక అంబర్‌పేట నియోజకవర్గం అధ్యక్షుడు పెంటమ్ వెంకట్ ఆధ్వర్యంలో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీల మనోభావాలను గ్రహించి కేసీఆర్

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

మరోసారి అసెంబ్లీలో కులగణనపై తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపించి నిజాయితీ చాటుకున్నాడని పేర్కొన్నారు. బి. ఈశ్వరరావు, అర్జున్, ఉపాధ్యక్షుడు భీమగౌని కృష్ణగౌడ్, నర్సింగ్ రావుయాదవ్, అభిషేక్, దామోదర్, లక్ష్మణ్‌గౌడ్, కృష్ణ, చంద్రకాంత్ యాదవ్, మహేశ్ పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

భగవంతుని పూజిస్తే కష్టాలు తొలగి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆదివారం యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దంపతులు దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ పూజారులు ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించి సన్మానించారు.

ప్రాచీన కళలు పూర్వీకులు ప్రసాదించిన వరప్రసాదం

కూచిపూడి నృత్యకారిణులతో వక్తలు ఆర్. కృష్ణయ్య, వేమూరి అనంత రామకృష్ణశర్మ

రవీంద్రభారతి, జూన్ 22 : అంతరించిపోతున్న ప్రాచీన లలిత కళలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత నాట్యగురువులు, ప్రభుత్వాలపై ఉందని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. రవీంద్రభారతిలోని మె యిన్‌హాల్‌లో నృత్యమాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ బాసర సరస్వతి అమ్మవారికి సంగీత, నృత్య నీరాజనం–2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ ఆర్ .కృష్ణయ్య, విశిష్ట అతిథిగా రచయిత, గాయకుడు అనంత రామకృష్ణశర్మ, డా. వేమూరి మంజుల, ఏకవీర, దైవజ్ఞశర్మ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి పలువురి నాట్యగురువులకు మెమొంటోలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ భారత దేశం అంటేనే ఆధ్యాత్మికు నిలయమని, ఎంతో మంది రుషులు జన్మించిన భారత దేశం నేడు ప్రపంచానికే విశ్వగురువుగా ప్రచూర్యం పొందిందన్నారు. పిల్లలు చిన్ననాటినుండే చదువుతో పాటు శాస్త్రీయ కళలైన కూచిపూడి, భరతనాట్యం నేర్చుకుంటే చదువుల్లో బాగా రాణించగల్గుతారని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు పాశ్చా త్య సంస్కృతికి గురికాకుండా భారతీయ సంస్కృంతి సాంప్రదాయాల వైపు దృష్టి చారించే విధంగా నాట్యగురువులు, అధ్యాపకులు కృషిచేయాలన్నారు. నృత్యమాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ నిర్వహాకుడు, డైరెక్టర్ ఎం. వీరేష్‌యాదవ్ చిన్నారి పిల్లలకు చక్కటి నృత్య ప్రదర్శనను నిర్వహించండం ఎంతో అభినందనీయమన్నారు. సభకు ముందు దాదాపు 200 మం ది చిన్నారి బాలికులు కూచిపూడి, భరత నా ట్యం, పేరిణి, జానపదం వంటి నృత్యాలను ప్రదర్శించి వీక్షకులను, తల్లిదండ్రులను మం త్ర ముగ్ధులను చేశారు.

కులగణనపై కేంద్రం స్పష్టత నివ్వాలి

కాచిగూడ, జూన్ 22: జనగణనలో కుల గణనపై కేంద్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలని బీసీ మహాసభ జాతీయ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ అన్నారు. ఆదివారం నింబోలిఅడ్డాలో ఆయన మాట్లాడుతూ కులగణన అనేది బీసీల సామాజిక, ఆర్థిక,రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో ప్రాతినిధ్యం సాధించడానికి కీలకమైన అంశమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈనెల 16న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ లో కులగణనకు సంబంధించిన స్పష్టమైన వివరణ లేకపోవడం బీసీలను తీవ్ర నిరాశకు గురిచేసిందని పేర్కొన్నారు. ఏప్రిల్ నెలలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో జనగణనలో కుల గణనను చేర్చాలని నిర్ణయించినప్పటికీ ఆ విషయాన్ని ప్రస్తావించకపోవడం బీసీల మనోభావాలకు విరుద్ధంగా ఉందన్నారు. ఈ అంశంపై కేంద్రం తక్షణమే స్పష్టత ఇవ్వాలని, బీసీల హక్కులను కాపాడేందుకు రాజ్యాంగబద్ధమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆరె కటికలను బీసీ-ఏ, లోకి మార్చాలి

ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, అన్ని రంగాల్లో వెనుకబడ్డ ఆరే కటికలను బీసీ డీ నుంచి బీసీ–ఏ, లోకి మార్చాలని ఆరెకటిక ప్రభుత్వ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల సంఘ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన గడ్డం వివేక్ వెంకటస్వామిని ఆరెకటిక ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఆధ్వర్యంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణలో ఆరెకటికలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలని మంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

– కాచిగూడ, జూన్ 22

ఆర్టీఐపై పారదర్శకత ఉండాలి

సమాచార హక్కు సాధన కమిటీ సభ్యులతో వ్యవస్థాపక అధ్యక్షుడు చంటి ముదిరాజ్

రవీంద్ర భారతి, జూన్ 22 : సమాచార హక్కు చట్టం అమలుపై ప్రభుత్వానికి పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌ప్రెస్ క్లబ్‌లో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి 33 జిల్లాల నుంచి ఆర్టీఐ సాధన కమిటీ సభ్యులు విచ్చేశారు. ఈ కార్యక్రమానికి చంటి ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని, ప్రభుత్వ అధికారుల్లో జవాబుదారీతనం కొరవడిందని, సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందని అన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్‌కు అప్పీల్ చేసుకోవాలని అన్నారు. కమిషన్ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూరప్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కన్వీనర్ కిఫ్ఫాయాత్ అలీ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్. దిలీప్‌రావ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపీనాథ్ కట్టెకోల, రాష్ట్ర కార్యదర్శి చింతల క్రిష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు వై. కార్తీక్ రెడ్డి, బి. లక్ష్మణ్, ఆర్. లక్ష్మణ్, వి. గణేశ్, వి. శ్రవణ్ కుమార్, రామకృష్ణ, అశోక్, 33 జిల్లాల సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ ఉత్పత్తుల సమస్యల పరిష్కారానికి కృషి

టింబర్ మార్చంట్స్ అనుబంధ పరిశ్రమల సంఘం సమావేశంలో పాల్గొన్న ఫారెస్ట్ అధికారులు సువర్ణ, రామలింగం, అసోసియేషన్ సభ్యులు

తెలుగు యూనివర్సిటీ, జూన్ 22: టింబర్ మార్చంట్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ డాక్టర్ సి. సువర్ణ హామీ ఇచ్చారు. రెడ్‌హిల్స్ లోగల ఫ్యాప్సీ భవన్‌లో తెలంగాణ టింబర్ మార్చంట్స్ సామిల్స్ అనుబంధ పరిశ్రమల సంఘం నాలుగవ జనరల్ బాడీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. అటవీ ఉత్పత్తుల వ్యాపారులపై అధికారుల తనిఖీలు, వేధింపులు ఉంటున్నాయని అనడం సమంజసం కాదని విధి నిర్వహణలో భాగంగానే వ్యవహరిస్తారని అన్నారు. వ్యాపారులను ఇబ్బంది పెట్టడం వారి లక్ష్యం కాదని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం టింబర్ డిపోలకు అనుబంధ వ్యాపారాలకు అనుమతులు ఇస్తారని ఆమె పేర్కొన్నారు. టింబర్ వ్యాపారుల సమస్యలను తెలుసుకునేందుకే ఈ సమావేశానికి హాజరైనట్లు వెల్లడించారు. వ్యాపారులు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆమె అన్నారు. ఐఎఫ్ఎస్ అధికారి జి. రామలింగం, ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ టింబర్ మర్చంట్స్ సామిల్స్ పరిశ్రమల సంఘం అధ్యక్షుడు రమణయ్య, ప్రధాన కార్యదర్శి గోపీకృష్ణ, కోశాధికారి పురుషోత్తం ఎం. పటేల్, వ్యాపారులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ కోశాధికారి చంద్రన్న ప్రసాద్ తదితరులు

రవీంద్ర భారతి, జూన్ 22 : తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 28 సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు జేఏసీ కోశాధికారి చంద్రన్న ప్రసాద్ తెలిపారు. ఆదివారం బషీర్ బాగ్ దేశోద్దారక భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ నేతలతో కలసి ఆయన మాట్లాడారు. ఉద్యమకారులను గుర్తించి, గుర్తింపు కార్డులు జారీ చేయాలని అన్నారు. అలాగే 250 గజాల ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. నెలకు రూ.30 వేల గౌరవ వేతనం, మలిదశలో అమరులైన కుటుంబాలకు రూ.10 లక్షల నగదు, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. తొలిదశ ఉద్యమకారుల కుటుంబాలకు కూడా ఆర్థిక, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. అమరవీరుల స్మృతి వనంను 100 ఎకరాలలో ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యమకారుల, అమరుల కుటుంబాలకు ఈఎస్ఐ సౌకర్యం, ఉచిత బస్సు పాసులు అందజేయాలని అన్నారు. అలాగే రూ.20 లక్షల సామాన్య, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యమ కళాకారులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి సాంస్కృతిక పాలసీని ప్రకటించాలని అన్నారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు గోధుమల కుమారస్వామి, కుసుమ సిద్ధారెడ్డి, సురుడు ప్రభాకర్, ఓవిరాల సుజ్జి, బట్టారి ఆంజనేయస్వామి, మోహన్ బైరాగి, వేముల యాదగిరి, గడ్డం సదానందం, సర్గ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి ఫౌండేషన్ వార్షికోత్సవాలు

విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

సుల్తాన్ బజార్, జూన్ 22 : విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని వాల్మీకి ఫౌండేషన్ చైర్మన్ సూర్యగణేశ్ అన్నారు. అనాథ, వెనుకబడిన పిల్లల ఉన్నతి కోసం కృషి చేస్తున్న వాల్మీకి ఫౌండేషన్ 17వ వార్షికోత్సవాన్ని 'ఏకత్వం – మనీ హాండ్స్, వన్ మిష న్' థీమ్‌తో డీఎమ్ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా మైల్స్ ఆఫ్ స్మైల్స్ కార్యక్రమం ద్వారా 100కు పైగా సైకిళ్లు, పాఠశాల పుస్తకాలు, క్రీడా సామగ్రిని గ్రామీణ ప్రాంత పిల్లలకు పంపిణీ చేశారు. 'ఎండ్ పీరియడ్ పావర్టీ' కార్యక్రమంలో భాగంగా ప్రత్యూష సపోర్ట్, పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగని సహకారంతో 3వేల బ యోడిగ్రేడబుల్ శానిటరీ ప్యాడ్‌లను హైస్కూ ల్ బాలికలకు అందజేశారు. సంస్థ జనరల్ సెక్రటరీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ హరి కిషన్ వాల్మీకి మాట్లాడుతూ.. సంస్థ నేతృత్వంలో 'వింగ్స్ ఆఫ్ హోప్' ద్వారా 500 మంది పిల్లలకు విమాన యాత్ర, 'ఎగ్ బ్యాంక్' ద్వారా పోషకాహార సహకారం, 'యూనిటీ ఎక్స్' ద్వారా యువత ఎక్స్పోజ్ ప్రోగ్రామ్‌లు నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామీణ యువత సాధికారత కోసం వాల్మీకి ఫౌండేషన్, ప్రగతి రిసార్ట్స్, ఐఐహెచ్ఎం హైదరాబాద్, స్కుల్ ఇంటర్నేషనల్‌తో ఒప్పందం కుదుర్చుకొని, మూడు నెలల పాటు నైపుణ్య(స్కిల్) శిక్షణ, ఉద్యోగ అవకాశాలను కల్పించే కొత్త ప్రాజెక్ట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. స్కుల్ ఇంటర్నేషనల్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ ఎన్ ఎస్ఎన్ మోహన్, ప్రగతి గ్రూప్ చైర్మన్ డాక్టర్ జి.బి.కె. రావు, సెక్యూరిటీ స్టడీస్ నిపుణులు డాక్టర్ రమేశ్ కన్నెగంటి, మౌనికరెడ్డి, కెన్నెడీ హాలిడే ట్రావెల్ సీఈవో వివిధ రంగాల ప్రముఖులు తదితరులు హాజరయ్యారు.

అనుమానాస్పద స్థితిలో జూనియర్ అసిస్టెంట్ మృతి

కాచిగూడ, జూన్ 22: అనుమానాస్పద స్థితిలో జూనియర్ అసిస్టెంట్ మృతి చెందిన ఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ తల్లోజు జోత్స్న, ఎస్ఐ డి.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లకుంట డివిజన్ గోల్నాకలోని వెంకటేశ్వర నగర్ ప్రాంతానికి చెందిన అంజయ్య కూతురు దాసరి నిషిత(25) హిమాయత్‌నగర్ మండల కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తుంది. కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉందని, శనివారం అర్ధరాత్రి నిషితకు ఫిట్స్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం ఆదివారం ఉదయం ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెం దినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు తెలిపారు. కాచిగూడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. అనుమానాస్పద మృతిగా నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుభాష్ తెలిపారు.

స్వల్ప అగ్నిప్రమాదం

సుల్తాన్‌బజార్, జూన్ 22 : బేగంబజార్ పరిధిలో ఉన్న మార్బుల్ నంబర్ ప్లేట్ దుకాణంలో ఆదివారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పారు. దుకాణంలో భారీగా చెత్త పేరుకుపోవడంతో కాలి బూడిదైనట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

కాచిగూడ, జూన్ 22: చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పీఎస్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం.. సనత్‌నగర్‌లోని ఫతేనగర్ ప్రాంతానికి చెందిన భూస కల్యాణ్‌కుమార్(26)ఐఐటీ పూర్తి చేశాడు. ఈనెల 11వ తేదీన ఫతేనగర్‌కు వెళ్లడానికి కాచిగూడ రైల్వే స్టేషన్‌కు వచ్చాడు. రేపల్లె రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడటంతో అతని రెండు కాళ్లు విరిగినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల కోరిక మేరకు రైల్వే పోలీసులు కల్యాణ్‌కుమార్‌ను ప్రవేట్ హాస్పిటల్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

మాదక ద్రవ్యాల నిరోధంపై అవగాహన కార్యక్రమం

నాంపల్లిలోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో మాదకద్రవ్యాల నిరోధంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు విద్యార్థులు

సుల్తాన్ బజార్, జూన్ 22 : హైదరాబాద్ మాదకద్రవ్య ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్–న్యూ) హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో గన్ ఫౌండ్రిలోని అలియా ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో మాదకద్రవ్య నిరోధక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు మాదకద్రవ్య పదార్థాలపై అవగాహన కల్పించడానికి, మాదకద్రవ్య రహిత జీవనశైలిని ప్రోత్సహించడానికి నిర్వహించిన కార్యక్రమంలో హెచ్–న్యూలోని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జీ ఎస్ డేనియల్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. మాదకద్రవ్యాల హానికరమైన ప్రభావాల గురించి తెలుసుకొని, విద్యా సంస్థలలో అటువంటి ప్రభావాలకు దూరంగా ఉండటం ఎలాగో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలల్లో మాదకద్రవ్యాల దుర్వినియోగం చాక్లెట్లు, క్యాండీల రూపంలో పాఠశాల పిల్లలను ఆకర్షించడానికి ఎలా జరుగుతుందో ఇన్‌స్పెక్టర్ క్లుప్తంగా వివరించారు, ఈ మాదక ద్రవ్యాల వలన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును నాశనం చేస్తుందని అన్నారు. శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, మేధో స్థాయిలను తగ్గిస్తుందో, మరణానికి దారితీస్తుందో కూడా ఆయన పిల్లలకు తెలిపారు. అదనంగా, మాదకద్రవ్యాల దుర్వినియోగం యొక్క చట్టపరమైన పరిణామాలను వివరించిన సీఐ మాదకద్రవ్యాల బారిన పడకూడదని, మాదకద్రవ్యాలను ప్రోత్సహించే స్నేహాలను నివారించాలని విద్యార్థులకు సూచించారు. నాంపల్లిలోని అలియాలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విశ్వనాథం గుప్తా, అరుణ హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ చొరవను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సబ్–ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సి. వెంకట రాములు, ఏ ఎస్ ఐ వి.ఆర్. సుబ్బారావు, హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ

అంబర్‌పేట డివిజన్ పటేల్‌నగర్ చౌరస్తాలోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో సనాతన ధర్మాన్ని కపాడేందుకు ప్రతి శనివారం దాదాపు 300 మంది పిల్లలు భక్తి శ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం చేస్తుంటారు. బీజేవైఎం నాయకుడు ఎ.యశ్వంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి కావ్యా కిషన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏబీవీ ఫౌండేషన్ నేతృత్వంలో ఆ విద్యార్థులకు స్కూలు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేసీ సీనియర్ నాయకులు డా.ఎన్.గౌతంరావు, జి.ఆనంద్‌గౌడ్, ఎ.భిక్షపతి, నరేష్‌గౌడ్, నాగరాజు, అనిల్, శ్రీకాంత్, శ్రీనివాస్‌యాదవ్, ఈశ్వర్, తిరుపతి గుప్త, సరోజిణి, ఎస్.ఎస్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– అంబర్‌పేట, జూన్ 22

దళిత్, ముస్లిం ఏక్తా లంచ్, ఏక్ దస్తర్ ఖాన్ పే కార్యక్రమం

ఆలియాలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వినోద్‌కుమార్

సుల్తాన్ బజార్, జూన్ 22 : మసీదులలో, మదర్సాలలో ఇతర కార్యకలాపాలకు ప్రోత్సహిస్తారనే అపవాదును తొలగించేందుకుగాను ఆదివారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఫ్రంట్ చైర్మన్ సనావుల్లా ఖాన్ ఆధ్వర్యంలో గన్ఫౌండ్రి లోని మసీద్ ఏ ఆలియాలో దళిత్, ముస్లిం ఏక్తా లంచ్, ఏక్ దస్తర్ ఖాన్ పే (ఒకే వేదికపై దళిత్ ముస్లింలు కలిసి సహ పంక్తి భోజనం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన దక్షిణాది రాష్ట్రాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, ఉస్మానియా యూనివర్సిటీ మాజీ డీన్ అఫ్ ఫ్యాకల్టీ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ఇతర దళిత సంఘాల నాయకులతో కలిసి మజీద్ ఆలియాను సందర్శించారు. ఈ సందర్భంగా సనావుల్లా ఖాన్ మసీదులలో నిర్వహించే కార్యక్రమాల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

బతుకమ్మకుంటలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి

అంబర్‌పేట, జూన్ 22 : డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావ